www.prajasakti.com
ప్రజాశక్తి

రోడ్డు అభివృద్ధి చేయాలని ధర్నా

ప్రజాశక్తి -మామిడికుదురు

నగరంలోని తాడి వారి పుంత రోడ్డును అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఆ ప్రాంత వాసులు ధర్నా నిర్వహించారు. వర్షం వస్తే గోతుల మయంగా ఉండి రోజుల తరబడి మురిగి నీరు నిల్వతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు .ఎంతో కాలం నుంచి అధ్వానంగా ఉన్న దీనిపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించి సమస్య పరిష్కరించాలని విన్నవించారు

నగరంలోని తాడివారి పుంత రోడ్డు వద్ద స్థానికుల ధర్నా

కొబ్బరి అధరహో

- సిరులు కురిపిస్తున్న కోనసీమ కొబ్బరి
- వెయ్యి కాయలు రూ.22 వేలు
- ఇతర రాష్ట్రాలకు ఎగుమతులే కారణం
- ఆనందం వ్యక్తంచేస్తున్న కొబ్బరి రైతులు
- ఆగస్టు నాటికి రూ.25 వేలకు చేరే అవకాశం

కొబ్బరి 'అధర'హో' స్థాయిలో ఉండడంతో అటు రైతులు, ఇటు వ్యాపారుల్లో జోష్ నెలకొంది. నారికేళం ధరలు మునుపెన్నడూ లేని స్థాయికి ఎగబాకి ఆల్ టైం రికార్డు నెల కొల్పాయి. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 1.80 లక్షల ఎకరాల్లో కొబ్బరి సాగవుతోంది. ఎకరానికి ప్రతి సంవత్సరం సగటున 6 వేల కాయలు ఉత్పత్తి అవుతున్నాయి జిల్లాలో రైతు వారీ వెయ్యి కాయల ధర రూ.22 వేలు ఉంది. జూలై మాసాంతం, ఆగస్టులో వచ్చే వినాయకచవితి నాటికి ధరలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని

ప్రజాశక్తి – రాజోలు

ప్రస్తుతం కొబ్బరి దిగుబడులు తక్కువగా ఉన్నప్పటికీ ధర గణనీయంగా పెరగడంతో రైతులు సంతృప్తిగా ఉన్నారు. ప్రస్తుత కొబ్బరి ధరలు గరిష్టస్థాయికి చేరడం తోపాటూ, భవిష్యత్తులో మార్కెట్ నిలకడగా ఉంటుందని అంచనాలు ఉండడంతో కొబ్బరి రైతులు సాగుపై ఆసక్తి కనబరుస్తు న్నారు. పక్వానికి వచ్చిన కాయలనే దింపాలని, వచ్చే ఒకటి, రెండు నెలల్లో ధరలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున.. అప్పటికి పక్వా నికి వచ్చిన కాయలు ఉంటే రైతులకు లాభం చేకూరుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి కొబ్బరి ఉత్తరాది రాష్ట్రాలకు ఎగుమతి అవుతు న్నాయి. పచ్చికొబ్బరి గండెరా (థిల్లీ క్వాలిటీ) రూ.20 వేల నుంచి రూ.22వేలు పలుకుతోంది. 70-80 బత్తీల కాయలు వెయ్యి రూ.12 వేలు ఉండగా, నెంబరు కాయల ధర రూ.13 వేలు ఉంది. కురిడీ కాయల ధర రూ.25 వేలు ఉంది.

ఎగుమతులు జోరు.

తమిళనాడు, కేరళలో కొబ్బరి దిగుబడి దాదాపు 50 శాతానికి తగ్గిపోవడంతో ఇక్కడి కొబ్బరికి విపరీతమైన డిమాండ్ వచ్చింది. అంతేకాక ఉత్తరాది రాష్ట్రాల్లో కొబ్బరి పరిశ్రమ లు వినియోగించే ఎండు కొబ్బరి ఇండోనేషియా, థాయ్‌లాండ్ తదితర దేశాల నుంచి దిగుమతి తగ్గిన కారణంగా ఉభయ గోదావరి జిల్లాల కొబ్బరికి డిమాండ్ పెరిగిందని పరిశీలకులు చెబుతున్నారు. ఉభయ గోదావరి జిల్లాల నుంచి రాయలసీమ ప్రాంతానికి, తెలంగాణలో పలు ప్రాంతాలతో పాటు గుజరాత్, రాజస్థాన్, మహా రాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఇంకా పలు ఉత్తరాది రాష్ట్రాలకు కొబ్బరికాయలు ఎగమతు లు అవుతున్నాయి. ఏటా జూలై, ఆగస్టు నెల ప్రథమార్ధంలో బీహారు రాష్ట్రానికి కొబ్బరి ఎగు మతులు అవుతాయి. 15 రోజులుగా బీహారు రాష్ట్రానికి ఎగుమతులు మొదలయ్యాయి. ముఖ్యంగా కోనసీమలోని అంబాజీపేట, మామిడి కుదురు ప్రాంతాల నుంచి ప్రతీరోజూ సుమారు 50 నుంచి 70 లారీలు కొబ్బరికాయ ఎగుమతి అవుతుండేవి. వ్యాపారవర్గాలు చెబుతున్నాయి. ఉభయ గోదావరి జిల్లాల నుంచి సుమారు 160 లారీల వరకు ఎగుమతులు జరుగుతున్నాయంటే కొబ్బరికి ఇతర రాష్ట్రాల్లో అంత డిమాండ్ ఉంది.

ఎగుమతికి సిద్ధంగా ఉన్న కొబ్బరికాయలు

ధర పెరగడంతో గిట్టుబాటు

రెండేళ్లుగా కొబ్బరి ధరలు తక్కువగానే ఉన్నాయి. దీనికితోడు దిగుబడి 50 శాతానికి పడిపోవడంతో దింపు కార్మికులకు, కూలీలకు సొమ్ములు చెల్లించగా రైతులకు ఏమీ మిగలని పరిస్థితులు చవిచూశాం. దిగుబడి తగ్గినప్పటికీ ప్రస్తుతం కొబ్బరి ధర పెరగడంతో గిట్టుబాటవుతోంది.

-కసుకుర్తి రామకృష్ణ, కొబ్బరి రైతు, శివకోడు

రెట్టింపైన ఎగుమతులు

కోనసీమ నుంచి ప్రతిరోజూ 40 లారీల కొబ్బరి ఎగుమతయ్యేది. ప్రస్తు తం డిమాండ్ నేపథ్యంలో 60 లారీలపై ఎగుమతవుతున్నాయి. ధరలు నిలకడగా ఉంటే రైతులు, వ్యాపారులతో పాటు, కొబ్బరి కార్మికు లకు మేలు జరుగుతుంది. 2 నెలలు కొబ్బరి మార్కెట్ నిలకడగా ఉండవచ్చు.

- పప్పోప్పుల సాయిరామ్,కొబ్బరి వ్యాపారి, వేగివారిపాలెం

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - రాజోలు

మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ అన్నారు. ఆదివారం సోంపల్లి గ్రామంలో శ్రీ కనకదుర్గ అగ్నికుల క్షత్రియ ఫిషర్ మెన్, బోట్స్ మెన్ కో- ఆపరేటివ్ సొసైటీ వద్ద ఆంధ్రప్రదేశ్ మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నైపుణ్యాభివృద్ధి, సామర్థ్యం పెంపు కొరకు ఏర్పాటు చేసిన అవగాహన, శిక్షణా కార్యక్రమంలో ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రదానిమంత్రి మత్స్య సంపద యోజన(పిఎమ్ఎమ్ఎస్‌వై)లో భాగంగా ప్రాథమిక మత్స్య సహకార సంఘాలను (పిఎఫ్‌సిఎస్) ఫిష్ ఫార్మర్స్ ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్ఎఫ్‌పిఒ)గా మార్చి వాటిని బలోపేతం చేసే లక్ష్యంతో ఈఅవగాహన సదస్సు, వ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. సోంపల్లి గ్రామంలో ఉన్న కనకదుర్గ అగ్నికుల క్షత్రియ ఫిషర్ మెన్, బోట్స్ మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా లబ్ధి పొందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మొదటి సంఘంగా నిలిచిందని ఎంఎల్ఎ దేవ అన్నారు. ఈ ప్రాథమిక సహకార సంఘాన్ని మోడల్ గా తీసుకుని ఫిష్ ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్ గా మార్చడం అయిందని అన్నారు. దీనివలన ఈ సంఘానికి ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా రూ.5 లక్షల నిర్వహణ వ్యయం కొరకు మంజూరు అయిందని, ఈమంజూరు అయిన సొమ్ములో మొదటి విడతగా రూ.65,855 ప్రస్తుతం వీరి సంఘం యొక్క ఖాతాకు జమ చేయబడిందని అన్నారు. రాజోలు నియోజక వర్గ పరిధిలో మొత్తం 36 మత్స్య సహకార సంఘాలకు గాను సుమారు 20 వేల మంది మత్స్యకారులకు ఈపథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో సోంపల్లి సర్పంచ్ కట్టా శ్రీనివాస్ రావు, ఉప సర్పంచ్ పొన్నమండ శ్రీనివాస్ రావు, ఫిషర్ మెన్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు సంకరపు ఆదినారాయణ, ఎఫ్.హెచ్ కమిటీ సభ్యులు తిరుమల ఆచార్యులు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెద్దకాపు, రాజోలు వైస్ ఎంపిపిలు పొలమూరి శ్యాంబాబు, ఇంటిపల్లి ఆనందరాజు, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి సిహెచ్.గోపాలకృష్ణ, ఆఫ్కాఫ్ సెంట్రల్ టీం సభ్యులు కె.గంగాధర్, పివిఎస్.కోటేశ్వర రావు, కూటమి నాయకులు చాగంటి స్వామి సూరిశెట్టి శ్రీనివాసరావు, మత్స్యకార సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ దేవ వరప్రసాద్

రైతులకు బాసటగా సొసైటీలు పని చేయాలి

ప్రజాశక్తి - ఆలమూరు

రైతులకు బాసటగా నిలిచేలా వ్యవసాయ సహకార పరపతి సంఘాలు పనిచేయాలని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. మండలంలోని పెనికేరు సొసైటీ నూతన ఛైర్మన్‌గా మేకా రాంబాబు నియమితులయ్యారు. పెనికేరు టిడిపి పరిశీలకులు ఈదర చిన్నబాబు ఆధ్వర్యంలో వాడపాలెంలోని వారి కార్యాలయాలలో ఆదివారం వారిరువురిని వేరువేరుగా కలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వారికి బొకే అందజేసి శాలువా కప్పి సత్కరించారు. అలాగే సోమవారం పెనికేరు పిఎసిఎస్ త్రిసభ్య కమిటీ బాధ్యతలు స్వీకరిస్తున్న కార్యక్రమానికి హాజరు కావలసిందిగా ఇరువురిని వారు కోరారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు గొడవర్తి సూర్య భాస్కర్రావు, కూటమి నేతలు కోన శ్రీనివాస్, గుత్తుల శ్రీకృష్ణ, మునగల రమణ, సలాది రాజు, వాసంశెట్టి రమణ, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ సత్యానందరావును సత్కరిస్తున్న పెనికేరు నేతలు

నేడు యథావిధిగా పిజిఆర్ఎస్

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు ఈ నెల 21న సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిఆర్ఎస్) ద్వారా అర్జీ దారుల వినతులను స్వీకరిస్తామని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం (పిజిఆర్ఎస్) ద్వారా అర్జీల స్వీకరణ ప్రక్రియ చేపట్టనున్నట్టు తెలిపారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు మూడు రెవెన్యూ డివిజన్ ప్రధాన కేంద్రాలలోను 4 మునిసి పల్ ప్రధాన కార్యాలయాలల్లోనూ 22 మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసు కోవాలని కలె క్టర్ తెలిపారు. అదేవి ధంగా అర్జీదారులు తమ అర్జీలను పిజిఆర్ఎస్ వెబ్‌సైట్ నందు నమోదు చేసుకోవచ్చన్నారు. నమోదైన అర్జీల పరిష్కార స్థితిగతులు సంబంధిత సమాచారం తెలుసుకు నేందుకు 1100 కి నేరుగా ఫోన్ చేసి సంప్రదించవచ్చునని తెలిపారు. అర్జీదారులు జిల్లా, డివిజన్, మండల నిర్దేశిత స్థాయిల లోనీ ప్రజా సమస్యల పరిష్కార వేదికలను ఆశ్రయించి తమ తమ సమస్యలకు తగు పరి ష్కార మార్గాలు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రవికుమార్‌ను అభినందిస్తున్న ఎంఎల్ఎ సుబ్బరాజు

కుండలేశ్వరం సొసైటీ అధ్యక్షునిగా రవికుమార్

ప్రజాశక్తి -కాట్రేనికోన

కుండలేశ్వరం సొసైటీ అధ్యక్షుని గా గంగుమల్ల రవికుమార్ ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పాల్గొని రవికుమారును అభినందించారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ ఎన్నికల్లో కూటమి గెలుపు కోసం కష్టపడి పనిచేసిన వారికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు, ఎఎంసి ఛైర్మన్ ఓగూరు భాగ్యశ్రీ, పిఎస్ఎన్ రాజు, టి.నాగేంద్ర, ఆకాశం శ్రీనివాస్, దాట్ల పవన్, గంగు మల్ల భద్రరావు, మోకా బాల ప్రసాద్, పిఎసిఎస్ సిఇఒలు రామచం ద్రరావు, రామకృష్ణంరాజు, ప్రసాద్ పాల్గొన్నారు.

అయినవిల్లిలో భారీ వర్షం

ప్రజాశక్తి - అయినవిల్లి

అధిక ఉష్ణోగ్రతలతో ఉక్కిరి బిక్కిరవుతున్న ప్రజలకు అయినవిల్లి మండలంలో శనివారం రాత్రి ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో కొంత ఉపశమనం కలిగింది ఈ వర్షంతో వీధి కాలువలు రోడ్లు జలమయంగా మారాయి. భారీ వర్షానికి రోడ్లు జలమయం కావడంతో వాహనదారులు ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రాష్ట్ర మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ అనుబంధ సంస్థ సిఐటియు పిలుపు మేరకు నగర పంచాయతీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె ఎనిమిదవ రోజైన ఆదివారం కొనసాగింది. నగర పంచాయతీ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన శిబిరంలో కార్మికులు విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు.ఈ శిబిరాన్ని ఉద్దేశించి నగర పంచాయతీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. ఇంజినీరింగ్ కార్మికులకు జిఒ.నెంబర్ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని,షరతులు లేకుండా ఇంజినీరింగ్,పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని,కార్మికులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గత సమ్మె కాలంలో జరిగిన ఒప్పంద హామీలను బేషరతుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు చెయ్యేరు గున్నేపల్లి సర్పంచ్ గోలకోటి దొరబాబు మద్దతు తెలిపారు. ఈ శిబిరంలో ఎస్.అజయ్ కుమార్, ఎన్.అరుణ్ కుమార్, జి.రమేష్, శ్రీనివాసరావు, వైవి.రమణ, ఎ.సత్తిబాబు, వై.ప్రసాద్, ఎస్. రామరాజు, జి.వెంకటేశ్వరరావు, కె .శివ, కె.గోవిందు, కె.శరత్, పలువురు పాల్గొన్నారు.

సమ్మెలో పాల్గొన్న మునిసిపల్ ఇంజినీరింగ్ కార్మికులు

పథకాల అమలులో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి - కాట్రేనికోన

సూపర్ సిక్స్ హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైసిపి ముమ్మిడివరం నియోజకవర్గ కోఆర్డినేటర్ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం గ్రంధి నాగేశ్వరరావు ఫంక్షన్ హాల్‌లో బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని వైసిపి మండల అధ్యక్షుడు నల్లా నరసింహమూర్తి అధ్యక్షతన మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన పొన్నాడ మాట్లాడుతూ ఆచరణ సాధ్యం కానీ సూపర్ సిక్స్ పథకాలను ఎన్నికల్లో ప్రచారం చేసి వాటిని అమలు చేయకుండా సంవత్సరకాలం మోసాలతో కాలం గడిపిన కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యకర్తలు గ్రామాలలో ప్రజలను చైతన్య పరచాలని, చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరిస్తూ పార్టీని బలోపేతం చేయాలన్నారు. రానున్న కాలంలో పార్టీ కోసం నిబద్ధత నిజాయితీగా పనిచేసే కార్యకర్తలకే మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు, కాజులూరు ఎంపిపి ఎం.మురళి, పితాని బాలకృష్ణ, ఏడిద చక్రపాణిరావు, జడ్‌పిటిసి నేల కిషోర్, ఎంపిపి కోలాటి సత్యవతి సత్యం ,మండల సర్పంచుల సమైక్య అధ్యక్షులు గంటి సుధాకర్, పెయ్యల చిట్టిబాబు, నడుంపల్లి సూరిబాబు, కాశి బాలముని కుమారి తదితరులు పాల్గొన్నారు.

రైతుల పురోభివృద్ధికి కృషి చేయాలి

- మంత్రి సుభాష్, ఎంఎల్ఎ సత్యానందరావు
- ఆలమూరు ఎఎంసి పాలకవర్గ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - ఆలమూరు

వ్యవసాయ మార్కెటింగ్ కమిటీల ద్వారా రైతుల పురోభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. స్థానిక శ్రీ వినాయక కన్వెన్షన్ హాల్ నందు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. నూతన పాలకవర్గంలో గౌరవాధ్యక్షులుగా కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, జనసేన పార్టీ నాయకురాలు కొత్తపల్లి వెంకటలక్ష్మి ఛైర్‌పర్సన్‌గాను, కేతా రాంబాబు ఉపాధ్యక్షులుగాను, కమిటీ సభ్యులుగా ఆకుల రామాంజనేయులు, చింతలపూడి శ్రీనివాస్ కుమార్, దూలం మంగాలక్ష్మి, గాదె మంగా, కాలా సత్యవేణి, కొమ్ము దేవి, నామాల సూర్యనారాయణ మూర్తి, రాయుడు నాగరామ దుర్గ, టేకుమూడి సీతారామలక్ష్మి, తోరాటి సత్య కిషోర్, వెత్సా సుబ్బారావు, గుత్తుల నాగేశ్వరరావు, దండే శ్రీదేవి, మోదుకూరు పిఎసిఎస్ అధ్యక్షుడు ఈదల శ్రీనివాస్ చౌదరి, స్థానిక సర్పంచ్ నాటి లావణ్య కుమార్ రాజా, ఆలమూరు అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్, జిల్లా అగ్రి ట్రేడ్ మార్కెటింగ్ ఆఫీసర్ల చేత మంత్రి సుభాష్ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాసరావు, శాసనమండలి మాజీ డిప్యూటీ స్పీకర్ రెడ్డి సుబ్రమణ్యం, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి ఆకుల రామకృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం పలువురు ప్రముఖులకు గౌరవ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పెద్దఎత్తున కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మంత్రి సుభాష్ తదితరులు

శిథిలావస్థలో అవుట్ ఫాల్ స్లూయిజ్‌లు

గోగన్నమఠంలో కడలి అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల దుస్థితి

ప్రజాశక్తి -మామిడికుదురు

సముద్రం, గోదావరి ఉప్పునీటి పోటు సాగు భూముల పైకి చొచ్చుకొని రాకుండా అడ్డుకునే కీలక నిర్మాణాలే అవుఫాల్ స్లూయిజ్‌లు.. అంతేకాకుండా పంటకు సాగు నీరు ఎంత ముఖ్యమో.. చేల లోని మురుగునీరు సకాలములో కిందకు దిగడంలో అంతే ప్రధానం వరి చేలలోని మురుగునీటిని కాలువల ద్వారా బయటకు పంపించే అవుట్ ఫాల్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో దశాబ్దాల నుంచి ప్రతి ఎటా రైతులు తీవ్ర నష్టాలకు గురవుతున్నారు

చౌడు గా మారుతున్న సారవంతమైన భూములు

స్లూయిజ్‌ల దుస్థితి పాలకులకు పట్టకపోవడంతో అవి మరింత శిథిలమై ముంపు నీరు దిగకపో వడంతో, ఉప్పునీటి పోటు ముందుకు చొచ్చుకు రావడం, సాగు భూముల్లో లవణీయత పెరిగి సారవంతమైన భూములు చౌడు భూములుగా మారుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నీరు నిల్వ ఉండటంతో సాగు చేయడానికి రైతులు వెనుకాడుతున్నారు భారీ వర్షాలు కురిసే సమయములో మురుగునీరు నిలిచిపోయి వరి చేలు చెరువులు గా దర్శనమిస్తున్నాయని రైతులు చెబుతున్నారు

దుర్భరంగా

మామిడికుదురు మండలంలో మూడు ప్రధానఅవుట్ ఫాల్ స్లూయిజ్‌ల ద్వారానే అన్ని డ్రెయిన్‌ల నుంచి వచ్చే మురుగునీరు దిగాల్సి ఉంది. మండల పరిధిలో సుమారు 2, 300 ఎకరాలలో వరి ఆయకట్టు ఉంది మురికి నీరు ఎక్కడ సంభించిన సమస్య జటిలం గా మారనుంది వాడబోది, బచ్చుల బంద మురుగు నీటి కాలువలకు సంబంధించి ఆదురులో ఉన్న అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల ద్వారా మురుగునీరు దిగాల్సి ఉంది. ఇవి శిథిల స్థితికి చేరడం తో 2023 నవంబర్‌లో దీనిపై నుంచి ట్రాక్టర్ వెళుతుండగా స్లాబ్ ఒక వైపు కూలిపోయింది. అప్పటి నుంచి స్లూయిజ్‌లపై పై రాకపోకలు స్తంభించి పోయాయి. ఇరువైపులా ఉన్న గోడలు బీటలు వారి విరిగిపోయాయి. నాలుగు తూముల్లో ఒక తూము తలుపులు పూర్తిగా తుప్పు పట్టి ఊడిపోయాయి మిగతా వాటి ఇనుప కమ్మీ లు విరిగిపోతున్నాయి గోదావరి వరద ఉగ్రరూపం దాల్చే సమయములో పరిస్థితి ఎలా ఉంటుందోనని స్థానిక గ్రామాల ప్రజలు ఆందోళన చెందుచున్నారు రానున్న సార్వా పంట కాలంలో భారీ వర్షాలు కురిస్తే ముంపు నీటి తాకిడి అధికమైతే స్లూయిజ్ ల తలుపులు ఎంత మాత్రమూ పనిచేసే అవకాశా లు లేవని రైతులు వాపోతున్నారు దీనికి సమీపంలో బచ్చులబంధ, గోగన్నమఠం పరిధిలో కడలి అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల పరిస్థితి కూడా ఇలాగే ప్రమాదకరంగా ఉంది వాటి తలుపులు కూడ రంధ్రాలు పడి, గోడలు బలహీనంగా మారి ఇరు వైపులా కరకట్ట దెబ్బతిన్నడంతో రక్షణ పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి శిథిల స్లూయిస్ లను ఆధునికీకరించాలని రైతులు కోరుతున్నారు

రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతాం

శిథిల స్థితికి చేరిన ఆయా అవుట్ ఫాల్ స్లూయిజ్‌లను ఆధుకికీకరించాల్సి ఉందని వశిష్ట సబ్ డివిజన్ ఎఇఇ టిఎల్ఎన్.మూర్తి అన్నారు.వరద నీరు డ్రెయిన్‌లోకి రాకుండా చర్యలు చేపడతాం ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాం .

ఆదుర్రులో స్లూయిజ్ శ్లాబ్ కూలి ఒరిగిన ట్రాక్టర్ (ఫైల్)

విద్యుత్ తీగల సమస్యపై ఆందోళన

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగల సమస్యను పరిష్కరించాలంటూ వానపల్లిపాలెం పంచాయతీ బివి.రమణయ్య నగర్ దళిత గ్రామస్తులు ఆదివారం ఆందోళన నిర్వహించారు. గ్రామస్తులు నివసించే ప్రాంతంలో సుమారు 15 రోజుల క్రితం వరి చేల్లో ఉన్న ఇనుప విద్యుత్ స్తంభం తుప్పు పట్టి పడిపోయిందన్నారు. విషయాన్ని విద్యుత్ శాఖ అధికారులకు సిబ్బందికి తెలియపరచామన్నారు. దీంతో విద్యుత్ సిబ్బంది పడిపోయిన విద్యుత్ స్తంభం ఆనంలో చిన్న కర్రను పాతి దానికి విద్యుత్ 11 కెవి మెయిన్ లైన్ సర్వీస్ వైర్లను కట్టి వెళ్లిపోయారన్నారు. అంతే తప్ప పడిపోయిన స్తంభం స్థానంలో మరో విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయలేదన్నారు. వర్షం వచ్చినా గాలి వీచినా విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు గురై ఇంటిలోని విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు కాలి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మనిషి చేతికందే ఎత్తులో 11 కెవి విద్యుత్ వైర్లను వేలాడదీయడంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నామన్నారు. మనిషికి తగిలే ఎత్తులో 11 కెవి విద్యుత్ వైర్లు వేలాడుతుండడంతో ప్రజలకు పశువులకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో నన్ను ఆందోళనతో కాలం గడుపుతున్నామని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు చొరవ తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

విద్యుత్ తీగలు వేలాడుతున్న ప్రదేశంలో ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

ఉపాధ్యాయుల సమస్య పరిష్కరించాలి

ప్రజాశక్తి - అమలాపురం

రాష్ట్రంలోని ఉపాధ్యాయుల క్యాడర్ స్ట్రెంగ్త్ సమస్యను వెంటనే పరిష్కరించి, జీతాలు చెల్లించేలా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.సురేంద్ర కుమార్, ఎంటివి ఎఎస్.సుబ్బారావు డిమాండ్ చేశారు. స్థానిక అమలాపురం యుటిఎఫ్ హోమ్‌లో జరిగిన జిల్లా కార్యవర్గం సమావేశంలో మాట్లాడుతూ, ఉపాధ్యాయుల బదిలీలు జరిగి ఇప్పటికీ రెండు నెలల కాలం పూర్తి కావస్తున్న, బదిలీ అయిన ఉపాధ్యాయుల కేడర్ స్ట్రెంగ్త్ సమస్య పరిష్కారం కాలేదని, దీనివలన ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించలేదని తెలియజేశారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించి, ఉపాధ్యాయులకు రెండు నెలల జీతం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎస్‌సి స్పాట్ వాల్యూయేషన్ సొమ్ములు ఇప్పటికీ చెల్లించ లేదని, నిధులు విడుదల చేసి వెంటనే ఉపాధ్యాయులకు చెల్లించాలని కోరారు. పి -4 రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్బంధంగా కాకుండా, స్వచ్ఛందంగా నిర్వహించేలా ఉండాలని కోరారు. పాఠశాలల్లో ఆన్లైన్ వర్కులు, యాప్ ల పని భారం తగ్గించి, ఉపాధ్యాయులపై పని ఒత్తిడి లేకుండా చేయాలని, ఉపాధ్యాయులను కేవలం పాఠాలు బోధించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆప్షనల్ హాలిడే (ఒహెచ్) వ్యక్తిగతంగా కాకుండా పాఠశాల మొత్తానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

చొప్పెల్ల పిఎసిఎస్ ఛైర్మన్‌గా వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - ఆలమూరు

వెంకటేశ్వరరావు

చొప్పెల్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం త్రిసభ్య కమిటీ ఛైర్మన్‌గా జనసేన పార్టీకి చెందిన నాగిరెడ్డి వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. ఈయన 2001లో చెముడులంక ఎంపిటిసి సభ్యునిగా టిడిపి నుంచి గెలుపొందారు. అలాగే మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా ఆ కాలంలో పనిచేశారు. ఈ పిఎసిఎస్ పరిధిలో చొప్పెల్ల, చెముడులంక, మడికి, బడుగువానిలంక గ్రామాలకు చెంది ఉంది. ఆదివారం ఆయన మాట్లాడుతూ రైతులకు ఉత్తమ సేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస రావుకు, కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కమిటీలో సభ్యులుగా చొప్పెల్లకు చెందిన నాగిరెడ్డి స్వామిని, మడికి శివారు మల్లవానితోటకు చెందిన పంపన సురేష్ కుమార్‌ను నియమించారు.

కార్టూ'నిజం'



నేరాలు ఘోరాలు

కారు బోల్తా

ప్రజాశక్తి - ముమ్మిడివరం

స్థానిక నగర పంచాయతీ పరిధిలో బైపాస్ రోడ్డులో అదుపుతప్పి కారు బోల్తా పడింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బై పాస్ రోడ్డులోని దొమ్మేటివారిపాలెం మలుపు వద్ద ఆదివారం తెల్లవారుజామున అమలాపురం నుంచి యానాం వైపు వెళుతున్న కారు అదుపుతప్పి తుప్పల్లోకి దూసుకుపోయి బోల్తా పడింది. ఘటన సమయంలో కారులో డ్రైవర్ ఒక్కడే ఉన్నట్లు సమాచారం. ఘటన స్థలాన్ని ఎస్ఐ డి.జ్వాలాసాగర్ పరిశీలించారు.

లభ్యం కాని యువకుని ఆచూకీ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

తన స్నేహితులతో వాడపల్లి వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వచ్చి గోదావరిలో స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు గోదావరిలో యువకుడు గల్లంతైన విషయం విదితమే. అయితే 36 గంటలు పైనే కావస్తున్నా యువకుని ఆచూకీ లభ్యం కాలేదు. ఖమ్మం జిల్లా వేంసూరు మండలం లచ్చన్నగూడెం గ్రామానికి చెందిన పామర్తి సాయి దినేష్ (22) సత్తుపల్లి వెస్ట్ మదర్ థెరిసా కాలేజీలో ఇంజనీరింగ్ చదువుతున్నాడు. శనివారం తన స్నేహితులతో వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చి గౌతమి గోదావరి నదిలో స్నానం చేస్తుండగా సాయి దినేష్ గల్లంతయ్యాడు. అతని ఆచూకీ కోసం సిఐ సిహెచ్.విద్యాసాగర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, ఎన్‌డిఆర్ఎఫ్ బలగాలు గోదావరి నదిలో ఆదివారం బోట్లపైన కోటిపల్లి వరకు అన్వేషించారు. అయినా సాయి దినేష్ ఆచూకీ లభ్యం కాలేదు.

బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - [illegible]

సారా బట్టీలపై పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. మండలంలోని సూరయ్యపేట, బీమేలు సరిహద్దుల్లో మారు మూలగల చింతలపల్లి కాలువగట్టు వెంబడి సారా కాస్తున్నారన్న సమాచారంతో దాడులు చేయగా, సారా తయారీకి ఉపయోగించే నాలుగు పీపాల బెల్లపు ఊటను గుర్తించి ధ్వంసం చేశామని తాళ్లపూడి ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు.

ఆరుగురు గంజాయి విక్రేతల అరెస్ట్

ప్రజాశక్తి - కడియం

కడియపులంక శ్మశాన వాటిక దగ్గర ఆదివారం గంజాయి అమ్ముతున్న ఐదుగురు యువకులు, ఒక బాలుని అరెస్టు చేసినట్లు కడియం సిఐ అల్లు వెంకటేశ్వరరావు తెలిపారు. ఎస్ఐ బి.ఎన్.డి.ప్రసాద్, సిబ్బంది వారిని పట్టుకుని అరెస్టు చేసినట్టు ఆయన తెలిపారు. చెడు వ్యసనాలకు బానిసై, గంజాయికి అలవాటు పడి, జల్సా ఖర్చుల కోసం గంజాయి అమ్మడం, దొంగతనాలు చేయడం మొదలుపెట్టారని తెలిపారు. వారి నుండి 6.3 కేజీల గంజాయి, వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీ చేసిన ఆరు బైకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరు గంజాయిని విశాఖ ఏజెన్సీ ప్రాంతమైన పేట గ్రామం నుంచి తీసుకుని వచ్చి ఇక్కడ చిన్న చిన్న పొట్లాలుగా చేసి అమ్ముతున్నట్టు తెలిపారు.

పర్యాటక రంగ అభివృద్ధికి ప్రాధాన్యత: మంత్రి దుర్గేష్

ప్రజాశక్తి - కాకినాడ

రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధికా ప్రాధాన్యత ఇస్తుందని పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం నగరంలోని విద్యుత్ నగర్‌లోని ఏ కన్వెన్షన్‌లో కాకినాడ ఈవెంట్ మేనేజర్స్ అసోసి యేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుక జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ఈమా లైమ్ లైట్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొని ప్రతిభావంతులైన యాంకర్లు, సింగర్లు, డాన్సర్స్, సౌండ్, లైటింగ్, ఎల్ఇడి టెక్నీషియన్లు తదితర నటులు, కళాకారులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈవెంట్ పరిశ్రమలో అత్యుత్తమ ప్రతిభను గుర్తించి, సత్కరించడానికి ఉద్దేశించిన ఈమా లైమ్ లైట్ అవార్డులను అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈవెంట్ పరిశ్రమ అభివృద్ధికి చేసిన కృషిని గుర్తించడం, ప్రశంసించడం గొప్ప విషయమని అన్నారు. పర్యాటక అభివృద్ధిలో భాగంగా ప్రకృతి సౌందర్యంతో పాటు ఎక్కువ సంఖ్యలో హోటల్స్, రిసార్ట్స్, గదులు, ఈవెంట్ మేనేజ్‌మెంట్‌ల ఏర్పాటు అవసరాన్ని వివరించారు. పిపిపి విధానంలో చేపడుతున్న పర్యాటక అభివృద్ధిలో భాగంగా సరికొత్త ఆలోచనలతో, సృజనాత్మకతతో కూడిన కార్యక్రమాలు చేపట్టాలని అసోసియేషన్లకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పి-4 విధానంలో భాగస్వామ్యులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. త్వరలోనే రాష్ట్రస్థాయిలో ఒక ఈవెంట్ మేనేజ్‌మెంట్ సమావేశం నిర్వహించి తద్వారా పలు ఈవెంట్ మేనేజర్స్ అసోసియేషన్ల సలహాలు, సూచనలు స్వీకరించి ముందుకు వెళ్తామన్నారు. భవిష్యత్‌లో మంచి ఈవెంట్‌లు చేయాలని అసోసియేషన్‌కు, కార్యవర్గ సభ్యులకు ఆకాంక్షించారు. స్థానికంగా ప్రతిభ గల మానవ వనరులను ప్రోత్సాహించాల్సిన అవసరాన్ని వివరిం చారు. ఈవెంట్‌ను నిర్వహించే సామర్థ్యం స్థానికంగా ఉన్న యువతలో మెండుగా ఉందన్నారు. దానిని వినియోగించుకోవాలని కోరారు. అటు శ్రీకాకుళం నుంచి ఇటు అనంతపురం వరకు ఉన్న పర్యాటక ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేసేందుకు కార్య క్రమాలు ఏర్పాటు చేసుకొని స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళు తున్నామన్నారు. ఈ మధ్య కాలంలోనే విశాఖపట్నం, విజయవాడలలో టూరిజం కాన్ క్లేవ్‌లు నిర్వహించామన్నారు. త్వరలోనే తిరుపతిలో ఇన్వెస్టర్ కాన్ క్లేవ్ నిర్వహిస్తామన్నారు. పిపిపి విధానంలో పర్యాటక అభివృద్ధి చేపట్టేందుకు ప్రయివేట్ ఇన్వెస్టర్లను ఆహ్వానిస్తున్నామన్నారు. పర్యాటకులను ఆకర్షించేందుకు, పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులు ఎక్కువ రోజులు ఉండేందుకు తాము చర్యలు చేపట్టామని తెలిపారు. రాబోయే రోజుల్లో పర్యాటకులను ఆకర్షించేందుకు ఎలాంటి కార్య క్రమాలు నిర్వహిస్తే బాగుంటుందన్న అంశంపై ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లు దృష్టి సారించాలన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురంల నుంచి ఈవెంట్ మేనేజర్స్, ఈవెంట్‌లలో పాల్గొనే కళాకారులకు సరైన అవకాశాలు కల్పించేందుకు సహకరిస్తానని మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. ఈవెంట్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్‌లను ప్రోత్సహించి ముందుకు తీసుకెళ్లే బాధ్యత తీసుకొని ఎలాంటి అవకాశాలు ఇవ్వాలనే అంశంపై ప్రభుత్వ పరంగా దష్టిసారిస్తామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో సినిమా రంగానికి సంబంధించిన నటీనటులు, కళాకారులు పాల్గొన్నారు.

శ్రామికులకు అండగా ఈ శ్రమ్

కార్మిక శాఖ సహాయ కమిషనర్ బిఎస్ఎం.వల్లీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఈశ్రమ్ ద్వారా అసంఘటిత రంగలో పనిచేసే ప్రతీ ఒక్క శ్రామికునికీ ఎంతో మేలు కలుగుతుందని కార్మిక శాఖ సహాయ కమిషనర్ బిఎస్ఎం.వల్లీ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకుని ప్రయోజనాలు పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ పథకంలో చేరితే అనేక ప్రయోజనాలున్నాయని అధికారులు కార్మికుల పని ప్రదేశాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రచారం నిర్వహిస్తున్నారు. క్షేత్రస్థాయిలో వలస కార్మికులను గుర్తించి వారికి ఉపాధి కల్పించేందుకు ఈశ్రమ్ చక్కగా ఉపయోగపడుతుందని వివరిస్తూ అసంఘటిత రంగ కార్మికుల కోసం జిల్లాలో సర్వే నిర్వహిస్తున్నారు. దీంతో ఈశ్రమ్ వెబ్‌పోర్టల్‌లో నమోదు ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా 'ప్రజాశక్తి'తో కార్మిక శాఖ సహాయ కమిషనర్ మాట్లాడారు.

ఈశ్రమ్‌తో ప్రయోజనాలు ఏమిటి..? ఇప్పటివరకూ ఎంతమందిని నమోదు చేశారు.

ఈ శ్రమ్‌లో ఇప్పటి వరకూ 3,57,396 మందిని నమోదు చేశాము. ఈ శ్రమ్‌లో చేరిన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వపరంగా అనేక ప్రయోజనాలు కల్పిస్తున్నారు. ప్రమాదవశాత్తు మృతి చెందినా, శాశ్వతంగా అంగవైకల్యం కలిగిన వారికి రూ.2లక్షల బీమా, పాక్షిక అంగవైకల్యం కలిగితే రూ.1 లక్ష బీమా ఉచితంగా అందిస్తూనే ఇతర ప్రయోజనాలు కల్పిస్తారు. ఈశ్రమ్ పోర్టల్‌లో చేరిన ప్రతీ అసంఘటిత కార్మికుడికి 12 అంకెలు గల ప్రత్యేక గుర్తింపు కార్డు యుఎఎన్ (యూనివర్సల్ ఐడెంటిఫికేషన్ నెంబరు) ఇస్తారు. ఈ కార్డు ఉంటేనే ప్రభుత్వం అందించే అన్నిరకాల సహాయం, సామాజిక భద్రత పథకాలు, సంక్షేమ పథకాలు అందుతాయి.

ఏయే రంగాలలో పనిచేసే వారు అర్హులు?

ఈ శ్రమ్‌లో నమోదుకు కార్మికులు నగదు చెల్లించనవసరం లేదు. ఉచింతగానే నమోదు ప్రక్రియ జరుగుతోంది. అసంఘటిత రంగంలో కార్మికులై ఉండి 18 నుంచి 60 సంవత్సరాల వయస్సు లోపు వారు ఇందులో చేరవచ్చు. ఆదాయ పన్ను చెల్లించే వారు, ఇపిఎఫ్, ఇఎస్ఐ సదుపాయాలున్న వారు ఈ పథకానికి అనర్హులు. భవన నిర్మాణ కార్మికులు, నర్సరీ కార్మికులు, షాపులు సంస్థలలో పనిచేసే కార్మికులు, వలస కార్మికులు, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్, చిన్న మరియు సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు, కౌలు రైతులు, మత్స్యకారులు, పశుపోషకులు, బీడీ కార్మికులు, ఎలక్ట్రీషియన్లు, తాపీ పని వారు, కూలీలు, ఉపాధి హామీ పథకంలో పనిచేసే కార్మికులు, క్వారీ, సామిల్లు కార్మికులు, చేతివృత్తులు, హమాలీలు, వీధి వర్తకులు, ఆశా, అంగన్‌వాడీ తదితర కార్మికులంతా ఈ పథకంలో నమోదు చేసుకునేందుకు అర్హులు.



ఈ శ్రమ్‌లో కార్మికులు తమ పేర్లను ఎలా నమోదు చేసుకోవాలి?

ఈ పథకంలో నమోదుకు e-Shram portal website i.e https// register.eshram.gov.in/user-selfలో సొంతగా సెల్ఫ్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు లేదా సచివాలయాల్లోనూ సిఎస్ఇ సెంటర్లలోనూ నమోదు జరుగుతోంది. కార్మికులు తమ ఆధార్‌తో పాటు, బ్యాంకు పాస్‌బుక్, నామినీ ఆధార్ వెంట తీసుకెళ్లాలి. అక్కడ పేర్లు నమోదు చేసుకోవాలి. సెల్ ఫోన్ తప్పనిసరిగా తీసుకు వెళ్లాలి. ఒటిపి నంబరు నమోదు అనంతరం ప్రక్రియ పూర్తివుతోంది. అక్కడే యుఎఎన్‌తో కూడిన ఈశ్రమ్ కార్డును జారీచేస్తారు. ఆధార్‌తో లింకయి ఉన్న ఫోన్ నెంబరు, బ్యాంకు అకౌంటు వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. యుఎఎన్ ఉన్న ప్రతీ ఒక్కరికి పిఎంఎస్‌బిఐ పథకం కింద రూ.2 లక్షలు, అంగవైకల్యం బీమా ఉచితంగా అందజేస్తారు. అలాగే ఎలాంటి వివరాలు అవసరమైనా, లేదా అనుమానాలను నివృత్తి చేసుకునేందుకు సంబంధిత కార్మిక శాఖ కార్యాలయంలో సంప్రందించాలి.

భవన నిర్మాణ కార్మికుల నమోదు ప్రక్రియ, గుర్తింపు కార్డులు జారీ ప్రక్రియ జరుగుతోందా ?

భవన నిర్మాణ కార్మికుల కోసం ప్రత్యేకంగా నమోదు ప్రక్రియ జరుగుతోంది. భవన, ఇతర నిర్మాణ కార్మికుల చట్టం 1996 క్రింద నమోదుకు 18 నుంచి 60 సంవత్సరముల మధ్య వయస్సు కలిగి సంవత్సరంలో 90 రోజులు భవన, ఇతర నిర్మాణ రంగంలోని 26 విభాగాలలో పనిచేసే వారంతా అర్హులే. అర్హులైన కార్మికులు దరఖాస్తు ఫారం నింపి పాస్‌పోర్టు సైజ్ ఫొటో, ఆధార్, బ్యాంకు అకౌంట్ జిరాక్స్, నామిని ఆధార్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ జతపర్చి నమోదు చేసుకోవాలి. నమోదుకు రూ.50, ప్రతి ఏటా రెన్యువల్‌కు రూ.12 చొప్పున చెల్లించాలి. ఈ గుర్తింపు కార్డుల నమోదు ప్రక్రియ ద్వారా ప్రమాద బీమాతో పాటు మహిళల ప్రసూతికి ప్రభుత్వం నగదు సహాయం అందజేస్తోంది.

విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

గ్రామాల్లో తలెత్తున్న విద్యుత్ సమస్యలను సత్వర పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని ఎడిఇ శ్రీధర్ పేర్కొన్నారు. మండలంలోని సంధిపూడిలో ఇటీవల కాలంలో దెబ్బతిన్న రెండు ట్రాన్స్‌ఫార్మర్లను ట్రాన్స్‌కో అధికారులు ఆదివారం వినియోగంలోకి తీసుకువచ్చారు. ఇటీవల కాలంలో రాత్రి వేళల్లో తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్న విషయాన్ని ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతలు ట్రాన్స్‌కో అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో రామచంద్రపురం ఇఇ కె.రత్నాలరావు, మండపేట ఎడిఇ సిహెచ్.శ్రీధర్, ఎఇ డిఎంకె.దుర్గా ప్రసాద్ సత్వరమే స్పందించారు. దీంతో లైన్ ఇన్‌స్పెక్టర్ వి.సత్యనారాయణ నేతృత్వంలో విద్యుత్ సిబ్బంది ఆదివారం గ్రామానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. రెండు ట్రాన్స్‌ఫార్మర్లు సక్రమంగా పనిచేయక పోవడం వల్లే రాత్రి వేళల్లో సమస్య ఉత్పన్న మవుతుందని గుర్తించారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం పక్కన ఉన్న 100 కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేపట్టి వినియోగం లోకి తీసుకువచ్చారు. అలాగే శ్రీవేణుగోపాలస్వామి ఆలయం పక్కన కాలిపోయి ఉన్న 6.3 కెవి మినీ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో బొమ్మూరు నుంచి తీసుకువచ్చిన కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుతో రాత్రివేళల్లో ఎటువంటి ఆటంకాలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరుగుతుందని లైన్‌మెన్ షేక్ బషీర్, తెలియజేశారు.

అన్నదాన భవన నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ శ్రీనివాస ప్రాంగణంలో నిర్మిస్తున్న శ్రీవకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి ఆదివారం హైదరాబాద్ క చెందిన చుండి వెంకట రామ సుబ్బారావు నాగ కళ్యాణి దంపతులు , వారి కుటుంబ సభ్యులు రూ.51,116 ఆలయ డిసి నల్లం సూర్య చక్రధరావుకు అందజేశారు.వీరికి స్వామివారి దర్శనం అనంతరం తీర్ధ ప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటం అందజేశారు.

గ్రాండ్ మాస్టర్ అబ్బులుకు నంది అవార్డు

ప్రజాశక్తి - ఆలమూరు

విజయవాడలో శ్రీ గుజ్జల సరళ దేవి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ ప్రతిభవంతుల ఎంపికల కార్యక్రమంలో నిర్వహించారు. ఇందులో మండలంలోని కలవచర్లకి చెందిన సీనియర్ గ్రాండ్ మాస్టర్ తాతపూడి అబ్బులుకు నంది అవార్డు దక్కింది. ఈ అవార్డును ప్రముఖ సినీ హీరో మార్షల్ ఆర్ట్స్ ఫైటర్ భానుచంద్ర చేతుల మీదగా ఈ అవార్డును ఆదివారం అబ్బులుకు నిర్వాహకులు అందించారు. ఈ సందర్భంగా వైఎంకె అకాడమీ ఫౌండర్ గల్లా ప్రకాశరావు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ విభాగాలలో అనేక పోటీలలో గుర్తింపు పొందిన ఒక వ్యక్తి అబ్బులు అని అన్నారు. దీంతో వైఎంకె గ్రాండ్ మాస్టర్ ఎం.శ్రీనివాసు, నిర్వాహకులు గల్లా రూపస్ పాల్, తదితరులు అబ్బులును అభినందించారు.

డబ్బులు అడిగిన వ్యక్తిపై దాడి

ప్రజాశక్తి - అమలాపురం

ఉద్యోగం ఇప్పిస్తానని తీసుకున్న డబ్బు ఇవ్వమంటే అడిన మధ్యవర్తిపై పలువురు శనివారం రాత్రి దాడికి పాల్పడ్డారు. కొత్తపేట మండలం అవిడికి చెందిన సకిలే రాజశేఖర్‌కి అమలాపురం మున్సిపాలిటీలో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తాను అని రూ.2 లక్షలు తీసుకుని రెండు సంవత్సరాలుగా తిప్పించుకోవడంతో దోనిపాటి మహేష్ మధ్యవర్తిత్వం వహించాడు. అమలాపురం మున్సిపాలిటీలో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తానని, ఓ ప్రజాప్రతినిధితో నాకు మంచి స్నేహం ఉందని అమలాపురం రాయల్ ఒకేషనల్ కాలేజీలో ప్రిన్సిపల్‌గా పని చేస్తున్న గుత్తుల విజయకుమార్, గతంలో అమలాపురం మునిసిపాలిటీల్లో పని చేసిన శిరసపల్లి ఉదయ్ శంకర్ అను వారు ఇద్దరూ తనను మోసం చేశారని సకిలే రాజశేఖర్ తెలిపారు. అయితు సకిలే రాజశేఖర్ ఇచ్చిన డబ్బులు తిరిగి ఇమ్మని మధ్యవర్తి దోనిపాటి మహేష్ అడిగాడు. పోలిశెట్టి అనే యువకుడు ఫోన్ చేసి మీకు ఇవ్వవలసిన డబ్బులు ఇస్తాము అని చెప్పి దోనిపాటి మహేష్‌ను పిలిపించుకున్నారు. ఓ ప్రజాప్రతినిధి ముఖ్య అనుచరులు యల్లమెల్ల విజయ్ కృష్ణ, రాయుడు రాజుతో కలిపి మొత్తం ఎనిమిది మంది అల్లవరం మండలం గోపాయిలంకలో దాడికి పాల్పడారు. తనను చంపాలనే ఉద్దేశంతో తనపై దాడిచేశారని ప్రాణాలతో తప్పించుకుని బంధువుల సహాయంతో అమలాపురం గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నట్లు దోనిపాటి మహేష్ ఆదివారం తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహేష్‌ను విసికె పార్టీ స్టేట్ సెక్రటరీ బొంతు రమణ పరామర్శించి బాధితులకి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నర్సిపూడి సొసైటీ ఛైర్మన్‌గా వెంకటస్వామి

ప్రజాశక్తి - ఆలమూరు

వెంకటస్వామి

నర్సిపూడి సొసైటీ ఛైర్మన్‌గా రాయుడు వెంకటస్వామి (బాబ్జి) నియమితులయ్యారు. రెండవసారి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్న బాబ్జి మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన కొత్తపేట ఎంఎల్ఎ సత్యానందరావుకు, నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే ఈ సహకార సంఘంలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి, లాకర్ల సదుపాయం కల్పించి, గోల్డ్ లోన్లు ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు బాబ్జి తెలిపారు. అలాగే ఈ త్రీ మెన్ కమిటీలో సభ్యులుగా నర్సిపూడికి చెందిన కండిబోట్ల బాలాజీ(టిడిపి), నవాబుపేటకు చెందిన దడాల కామంతరాజు(జనసేన) ఉన్నారు. దీంతో త్రిసభ్య కమిటీ సభ్యులను రెండు గ్రామాలకు చెందిన పలువురు ప్రముఖులు అభినందిస్తున్నారు.

కార్టూనిస్ట్ రాముకు బహుమతి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్



బహుమతి పొందిన రాము కార్టూన్

విశాలాక్షి సాహిత్య మాసపత్రిక 16 వ వార్షికోత్సవం సందర్భంగా మామిడిపూడి రామ కృష్ణయ్య స్మారక జాతీయ స్థాయి కార్టూన్ పోటీల్లో అమలాపురం రూరల్ బండారులంక గ్రామానికి చెందిన వ్యంగ్య చిత్రకారుడు మాడా రాము గీసిన కార్టూన్ కి ప్రత్యేక బహుమతి లభించింది. 170 ఎంట్రీలు వచ్చిన ఈ పోటీలో ప్రఖ్యాత కార్టూనిస్ట్ జయదేవ్ బాబు 35 కార్టూన్లు బహుమతులను అర్హత కలిగినవి గాఎంపిక చేశారు. ఈ సందర్భంగా విశాలాక్షి సంపాదకుడు ఈతకోట సుబ్బారావు నుంచి రాము సమాచారాన్ని అందుకున్నారు. ఆదివారం నెల్లూరు లో జరిగిన విశాలాక్షి మాసపత్రిక 16 వ వార్షికోత్సవ వేడుకలలో విశాలాక్షి విరజల్లులు పేరుతో బహుమతి పొందిన కార్టూన్ల సంకలనాన్ని పబ్లిషర్ కోసూరి రత్నం, ఎడిటర్ సుబ్బారావు, ఎంఎల్ఎ మండలి బుద్ధప్రసాద్, శతాధిక గ్రంథకర్త జివి.పూర్ణ చంద్, నెల్లూరు 25 సంఘాల అధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి తదితర ప్రముఖుల సమక్షంలో విడుదల చేసి విజేతలను అభినందించారు.

సుపరిపాలనపై కరపత్రాలు అందిస్తున్న ఎంఎల్ఎ వేగుళ్ల

పలు గ్రామాల్లో సుపరిపాలన

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కేదార్లంక, అద్దంకివారిలంక, గ్రామాల్లో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆదివారం రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కూటమి పాలనలో రాష్ట్రాభివద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. ఇంటింటా పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

ఎంఎల్ఎ వేగుళ్లను కలిసిన పిఎసిఎస్ నూతన ఛైర్మన్లు

ప్రజాశక్తి - మండపేట, కపిలేశ్వరపురం

మండపేట మండలం కేశవరం, కపిలేశ్వరపురం మండలం పడమరఖండ్రిక పిఎసిఎస్ ఛైర్మన్‌లు గా నియమితులైన ఉండమట్ల శ్రీనివాసరావు, పుత్సల శ్రీనివాస్ లు ఆదివారం మండపేట టిడిపి కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళజోగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసారు. మెంబర్లు గా నియమితులైన వారందరినీ ఎంఎల్ఎ వేగుళ్ళ సత్కరించారు. కేశవరం పిఎసిఎస్ మెంబర్లుగా చంద్రమళ్ళ సూర్యప్రకాశరావు, మేఘం సత్యనారాయణమూర్తి , పడమరఖండ్రిక పిఎసిఎస్ మెంబర్లు గా కర్రి పార్వతి, మాత వెంకటరమణ నియమితులయ్యారు.

ఘనంగా అసిరాంబ అమ్మవారి జాతర

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగరలో అశిరాంబ అమ్మవారి జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. యాత్రికులు అమ్మవారిని దర్శించుకున్నారు. సోమవారం ఆలయం వద్ద తీర్థం, మంగళవారం నైవేద్యాల సమర్పణ తో అమ్మవారి జాతర మహోత్సవాలు ముగించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు

టిడిపిలో వైసిపి కార్యకర్తల చేరిక

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఎస్.యానాంకు చెందిన వైసిపి కార్యకర్తలు అమలాపురం ఎంఎల్ఎ ఆనందరావు సమక్షంలో ఆదివారం టిడిపిలో చేరారు. వారికి ఎంఎల్ఎ ఆనందరావు టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంఎల్ఎ ఆనందరావు నియోజకవర్గాన్ని, ఎస్.యాపంం గ్రామాన్ని అన్ని రంగాలలోనూ అభివృద్ధి చేస్తుండడం, రాష్ట్రంలో సుపరిపాలన జరుగుతుండటంతో ఆకర్షితులమై టిడిపిలో చేరినట్లు దారా రత్న బాబు,యార్లగడ్డ భాస్కరరావు, మందపాటి లక్ష్మణరావు, సబ్బతి దుర్గాప్రసాద్, దారా బాలయ్య, మందపాటి శ్రీను, యార్లగడ్డ దాసు, మందపాటి నరేష్, దారా శ్రీను తదితరులు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు, రాష్ట్ర డిసిఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, బండారు వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ మిథున్ రెడ్డిపై అక్రమ కేసులు బనాయింపు

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

సిఎం చంద్రబాబు కక్ష సాధింపుల్లో భాగమే వైసిపి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేశారని వైసిపి జిల్లా కార్యదర్శి పొగాకు శ్రీను విమర్శించారు. ఉప్పలగుప్తంలో ఆదివారం శ్రీను విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఏదో ఒక విధంగా వైఎస్.జగన్ చుట్టూ ఉన్న వారిపై తప్పుడు కేసులు బనాయించి వేధించాలనే లక్ష్యంతో సిఎం చంద్రబాబు పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.(ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నారన్న అక్కసుతో వైసిపి లోని కీలక నేతలపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు..రాష్ట్రంలో జరుగుతున్నది సుపరిపాలన కాదని అరాచక పాలన సాగిస్తున్నారని అన్నారు. ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును తామంతా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్రం

ప్రజాశక్తి - అమలాపురం

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజావ్యతిరేక విధానాల వలన ఈ దేశ ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, సిపిఐ జాతీయ సమితి సభ్యులు తాటిపాక మధు అన్నారు. సీపీఐ అంబేద్కర్ కోనసీమ జిల్లా 2 వ మహాసభల సందర్భంగా ఆదివారం జరిగిన ప్రతినిధుల సభ నుద్దేశించి మాట్లాడారు. విద్యుత్ స్మార్ట్ మీటర్ల వలన ప్రజలకు ధరల షాక్ తగులుతుందని, మీటర్లు బిగించకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. తొలుత సిపిఐ జెండాను డాక్టర్ చెలికాని స్టాలిన్ ఆవిష్కరించారు. బండారు. సావిత్రి, జేసుదాసు, శీలం. వెంకటేష్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన ప్రతినిధుల సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి కె.సత్తిబాబు, దేవ.రాజేంద్రప్రసాద్, పెద్దిరెడ్డి.రాము తదితరులు మాట్లాడారు

తాగునీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మండలంలో పలు ప్రాంతాలకు రెండు రోజులపాటు తాగునీటి సరఫరా అంతరాయం కలుగుతుందని ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ రమణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాత పైపులైన్ నుంచి నూతనంగా ఏర్పాటు చేసిన పైప్‌లైన్‌కు మార్పు చేయడం కారణంగా నాగులపల్లి రక్షిత మంచినీటి పథకం ప్రాజెక్ట్ నుంచి వాకతిప్ప, కుతుకుడుమిల్లి, కొత్తపల్లి, రవీంద్రపురం, ఉప్పాడ వివర్స్ కాలనీ, సుబ్బంపేట, కొత్తమాయాపట్నం, అమీనాబాద్ గ్రామాల్లో ఉన్న ట్యాంకులకు మంగళవారం, బుధవారం తాగునీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని అన్నారు. గ్రామ ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

సిఎంఆర్ఎఫ్ చెక్ అందజేత

ప్రజాశక్తి - తాళ్ళరేవు

తాళ్లరేవు పంచాయతీ శ్రీరామనగర్‌కు చెందిన మట్టపర్తి నాగేశ్వరరావుకు సిఎంఆర్ఎఫ్ నుంచి విడుదలైన రూ.22,300 చెక్‌ను ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు ఆదివారం అందజేశారు. ఇటీవల కిడ్నీ సమస్యకు సంబంధించి నాగేశ్వరరావు శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్, కేశవ స్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ కంచర్ల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఆదివారం ఎన్నికైంది. లయన్స్ అధ్యక్షులుగా కంటే ఉదయ్‌భాస్కర్‌చౌదరి, కార్యదర్శిగా వెంపాటి రామారావు, ట్రెజరర్‌గా కొత్త కృష్ణచైతన్య ఎన్నికయ్యారు. వీరిని ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ గవర్నర్ చిట్నీడి శ్రీనివాసు, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు గోలి శ్రీరాములు, కోడూరి రంగారావు, ఆర్‌సి పి.గంగాధరరావు, పాస్ట్ ప్రెసిడెంట్ ఎంఎస్‌బి. గంగాధరరావు, కార్యదర్శి ఎం.పద్మావతి, ట్రెజరర్ సిహెచ్.జగ్గారావు అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఉదయ్‌భాస్కర్‌ను ఆయన టెన్త్ క్లాస్ స్నేహితులు శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకే డ్రంక్ అండ్ డ్రైవ్

ప్రజాశక్తి - కాజులూరు

ప్రమాదాలను నివారించేందుకే డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు గొల్లపాలెం ఎస్ఐ ఎం.మోహన్‌కుమార్ అన్నారు. ఆదివారం కోలంక శివారులో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ప్రధానంగా యువత శని, ఆదివారాల్లో రాజమహేంద్రవరం, మండపేట, తాడేపల్లిగూడెం వంటి సుదూర ప్రాంతాల నుంచి వచ్చి యానాం వస్తున్నారని అన్నారు. మద్యం తక్కువ ధరకు లభించడంతో మద్యాన్ని పరిమితికి మించి తాగివాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయ న్నారు. వీటిని నివారించడానికి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహి ంచి మద్యం సేవించిన వారి నుంచి జరిమానా విధించడం, లేదా న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టడం జరుగుతుం దన్నారు.

మహేశ్వరరావుకు పురస్కారం

ప్రజాశక్తి - కాకినాడ

ప్రకృతి వైద్య సేవలు అందిస్తున్న ఒంటిమామిడి కెవికె. మహేశ్వరరావుకు సంప్రదాయ ప్రకృతి వైద్యుల పురస్కారం లభించింది. ఆదివారం దంటు కళాక్షేత్రంలో నిర్వహించిన యంగ్ మైండ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో ఈ అవార్డును ఎంఎల్‌సిలు పేరాబత్తుల రాజశేఖర్, జి.శ్రీనివాసులనాయుడు, సంస్థ ఛైర్మన్ వాకడ వెంకటరమణ చేతుల మీదుగా పురస్కారాన్ని అందజేశారు.

CHANGE OF NAME

I, **LUKE JULEAT LATHA,** W/o. Seelam Prasad, D.No. 2-44-9, RCM Church, Alcot Gardens, ILTD Junction, Rajamahendravaram, E.G. Distrct, A.P., Pin: 533101, I have changed my name from **SEELAM JULEAT LATHA** (Old Name) to **LUKE JULEAT LATHA** (New Name). Hence forth Iam being called **LUKE JULEAT LATHA,** W/o. Seelam Prasad, for all purpose.

CHANGE OF NAME

I, **MIRTHIPATI KANAKA VENKATA LAKSHMI PAVANI,** W/o. Mirthipati Venkata Srinivasu, D.No. 60-8-1, Satyeswari Nilayam, P&T Colony, 2nd Street, Raja Theatre, Rajamahendravaram, E.G. Distrct, A.P., Pin: 533105, I have changed my name from **PALAKURTHI PAVANI** (Old Name) to **MIRTHIPATI KANAKA VENKATA LAKSHMI PAVANI** (New Name). Hence forth Iam being called **MIRTHIPATI KANAKA VENKATA LAKSHMI PAVANI,** W/o. Mirthipati Venkata Srinivasu, for all purpose.

IN THE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE, KAKINADA
E.A. No.45/2025, E.P.No.297/2024 in O.S. No.732/2020

Between:
Yekkala Naga Venkata Satyanarayana ...Claim Petitioner
and
1) Penkey Durga Prasada Rao (DHr)
2) Chintapalli Venkata Lakshmi (1st JDr)
3) Chintapalli Satyanarayana (2nd JDr)
...Respondents

To:
2) Chintapalli Venkata Lakshmi, W/o. Satyanarayana, Hindu, Housewife, D.No.69-6A-5 Somalamma Veedhi, Kotha Gaigolupadu, Kakinada.
3) Chintapalli Satyanarayana, S/o. (Late) Satyam, HIndu, Business, D.No.69-6A-5 Somalamma Veedhi, Kotha Gaigolupadu, Kakinada.

పై నెంబరు E.A.లో 2వ మరియు 3వ JDRs/Respondents అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.28-07-2025** తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై E.A. మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
G.S.ప్రభాకరరావు, G.V.లక్ష్మి,
అడ్వకేట్స్, డో.నెం.67-1-43/3, అశోక్‌నగర్
కాకినాడ, సెల్: 9441712729

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా
Creditor I.P.No.20/2025

Between:
Vanka Chandrasekhar **...Petitioner**
And
1. Pachipulusu Rambabu s/o.Late Bala Subbayya, Hindu, aged 51 years, Business, D.No.5-65, Rajanagaram-533294, Raja nagaram Mandal, E.G.Dt.
2. Samudrala Venkateswara Rao S/o. Late Ramayya, aged 76 yeasrs, Business, D.No.5-50, Main Road, Rajanagram-533294, Rajanagaram Mandal, E.G.Dt., PJCJC, RJY, Rajanagaram Mandal, E.G.Dt.
...1,2,Respondents

పై గ్రంథములో 1వ ప్రతివాది, 2వ ప్రతివాదికి వ్రాసి ఇచ్చిన క్రయ దస్తావేజు **నెం.2356/2025 ది.19-03-2025** యస్.ఆర్.ఒ. రాజానగరం లో రిజిస్ట్రరు కాబడిన సదరు దస్తావేజు చెల్లదని మరియు 1వ ప్రతివాదిని ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని పిటిషనర్ పై కోర్టులో గ్రంథము దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైనా పై గ్రంథములో ఎటువంటి అభ్యంతరములు ఉన్న ఎడల **ది. 05-08-2025** తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం **10.30** గం॥లకు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేనిచో కోర్టు చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకొందురు.

(By Order of Court)
V.J.K.S.రావు
అడ్వకేట్, రాజమండ్రి
సెల్:9347273597

పేపర్ పబ్లికేషన్
మహారాజ శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి cum జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ రామచంద్రపురం
IA No.759/2024 in OS.No.430/2024

Between:-
పితల శ్రీనివాస్ యాదవ్ **...పిటిషనర్/వాది**
And
కొర్ల దుర్గా రావు **...రెస్పోండెంట్/ప్రతివాది**
Hearing Date 01-08-2025
ప్రతివాది చిరునామా
కొర్ల దుర్గా రావు తండ్రి కొర్ల సత్యనారాయణ, D.No.1-63/3, అరికిరేవుల గ్రామం,బిక్కవోలు మండలము, తూర్పు గోదావరి జిల్లా.

అను మీ పైన పై కోర్టు నందు **IA No.759/2024 in OS.No.430/2024** దాకలు అయినందున పై కోర్టు వారు నోటీస్‌లు పంపినను తీసుకొనకుండా వుండుట వలన గౌరవ శ్రీ కోర్ట్ వారు ఆర్డర్ ప్రకారము దావా వాయిదా దివి **01 -08 -2025** సం॥తేదీన అయివున్నది. ఆరోజున మీరు ఉదయము **10-30** లగాయతు కోర్ట్ వారు యెదుట హాజరు కావలెను, లేని యెడల పరోక్ష మందు తీర్మానించ బడునుఅని తెలియ చేయడమయినది.

గుబ్బల శ్రీనివాస్
కుడుపూడి కిరణ్ శ్రీనివాస్,
న్యాయవాదులు,
గుబ్బలవారిపేట, రామచంద్రపురం,
Dr.B.R.A.కోనసీమ జిల్లా
సెల్:8125452224,7386002501

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల తగాదాల పరిష్కార కమిషన్ - విజయవాడ
ఎఫ్.ఎ.నెం.250 ఆఫ్ 2024 సి.సి. నెం.46 ఆఫ్ 2023
(తేది: 29-02-2024న రాజమహేంద్రవరం వద్ద తూర్పు గోదావరి జిల్లా వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ ఫైల్‌లో)

బిట్వీన్ :
ఒకినావా ఆటో టెక్ ప్రైవేట్ లిమిటెడ్,రిప్రజెంటెడ్ బై మేనేజింగ్ డైరెక్టర్, కార్పొరేట్ ఆఫీస్, యూనిట్ నెం. 651-654, 6వ అంతస్తు, జె.ఎం.డి మెగాపోలీస్ సెక్టార్ 48, సహన్ రోడ్, గుర్గావ్ హర్యానా ఇండియా- 122018.
.....పిటిషనర్/అప్పిలెంట్
మరియు :
శ్రీ లక్ష్మీ గాయత్రి మోటార్స్ మరియు ఇతరులు
....రెస్పాండెంట్
టు,
ఆర్-3: శ్రీ లక్ష్మీ గాయత్రి మోటార్స్, దాని యజమాని ప్రతినిధి, డోర్ నెం.45-22-11/1, వార్డ్ నెం.26A, బైపాస్ రోడ్, తాడితోట, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.

గౌరవ కమిషనర్ వారి అనుమతితో తెలియజేయనది ఏమనగా పైన ఉదహరించిన అప్పీల్‌లలో అప్పిలెంట్ సి.సి.నెం: 46 ఆఫ్ 2023 అప్పీల్ దాఖలు చేసివున్నారు, మీకు పలుమార్లు నోటీసు పంపినప్పటికీ మీరు హాజరు కావడంలేదు. సదరు కమిషనర్ వారి ఉత్తరువుల మేరకు, **తే 04-08-2025దిన వాయిదా ఉన్నది. మీరు ఉ॥10.30గం॥లకు హాజరు కాగలరు.** మీకు నోటీసును ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాము. మీరు కాని మీతరపున న్యాయవాది ద్వారా కానీ పైన తెలిపిన వాయిదా నాడు గౌరవ కమిషనర్ ఎదుట హాజరుకావలెను.

అప్పీల్ వాయిదా : 04-08-2025

జాగర్లపూడి వెంకటేశ్వర ప్రసాద్
జాగర్లపూడి లక్ష్మి శివనారాయణ
న్యాయవాదులు,
41 -5 -16 పాత పోలీస్ స్టేషన్ రోడ్,
కృష్ణలంక, విజయవాడ, **ఫోన్: 9440696216.**